# గిన్నిసు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు నందు " మెప్మా " కు చోటు..!!

కడప, ఏప్రిల్. 2:-అక్షర టైమ్స్ (బ్యూరో)
జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి చేతుల మీదుగా విజయవాడ నుంచి వచ్చిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ మరియు వరల్డ్ రికార్డు యూనియన్ వారు వైయస్సార్ కడప జిల్లాకుఅందచేసిన 3 రకాల ప్రపంచ రికార్డులను కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం మెప్మా పీడీ కిరణ్ కుమార్, సిబ్బందితో కలిసి అందుకోవడం జరిగింది.

<u>వివరాలు</u>

స్వయం సహాయక సంఘ సభ్యులు ఉత్పతులతో సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా సంస్థలు తమ వ్యాపారాలను వృద్ధి చేసుకోవడానికి, మార్కెట్ లో వృద్ధి చెందడానికి సమగ్ర డిజిటల్ ప్లాట్ ఫారమ్ ను అందించడం తద్వారా "ఆర్థిక వృద్ధి మరియు సుస్థిర జీవనోపాధిని ఏర్పరచుకొని, సాధికారత ను సాధించడం" ముఖ్య ఉదేశ్యం.మెప్మా - పట్టణాలలోని స్వయం సహాయక సంఘ సభ్యుల ఉత్పత్తుల నాణ్యతను పెంచి, వాటికి అవసరమైన స్టాండర్డ్స్ ను ఏర్పాటుచేసి, ప్యాకేజింగ్ మరియు బ్రాండింగ్ వంటి వాటిని ఏర్పాటు చేయుటకు నిపుణులైన ONDC (Open Network for Digital Commerce) - WOW.GENI సంస్థలతో మెప్మా సంస్థ అనుసంధానమై పనిచేస్తున్నది.లక్ష్యం:అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 సందర్భంగా మార్చి 8వ తేదీ నాడు ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఉత్పత్తులకు పైగా అమ్మకం జరపడం ద్వారా కోటి రూపాయలకు పైగా ఆదాయం సంఘ సభ్యులకు వచ్చేలాచేయుటకు ప్రణాళిక చేయడమైనది.మిషన్ డైరెక్టర్, మెప్మా వారు వైయస్సార్ కడప జిల్లాకు 13,258 ఉత్పత్తుల పైగా అమ్మకం జరపడం ద్వారా సుమారు 5 లక్షలు రూపాయలకు పైగా ఆదాయం సంఘ సభ్యులకు వచ్చేలా చేయుటకు ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు చేయడమైనది

<u>ప్రణాళిక:</u>

ఒపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ONDC) E-Commerce ద్వారా SHG వారి ఉత్పత్తులను ప్రమోట్ చేయడం. వైయస్సార్ కడప జిల్లా వ్యాప్తంగా సంఘ సభ్యుల నుండి 672 రకాల ఉత్పత్తులను గుర్తించి ONDC నందు అప్డేట్ చేయడమైనది.ONDC ద్వారా Wow Geni అప్లికేషను లింక్ చేయడం



జరిగింది.Wow Geni app నందు 672 రకాల ఉత్పత్తుల గాను 38 రకాల బ్రాండింగ్ గల ఉత్పత్తులకు ఆమోదం పొందడం జరిగింది.ఈ 38 రకాల బ్రాండింగ్ ఉత్పతులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రీ బుకింగ్ అవకాశం కల్పించడం జరిగింది.

నివేదిక

ఈ అవకాశాన్ని ఉపయోగించు కొని YSR Kadapa జిల్లా నందు 5100 మంది ప్రీ బుకింగ్ చేసుకోవడం జరిగినది.ప్రీబుకింగ్ చేసుకున్న 5100 వినియోగదారులకు March 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ఏక కాలంలో డెలివరీ చేయడం జరిగింది. 5100 ఉత్పత్తుల పైగా అమ్మకం జరపడం ద్వారా సుమారు 5,33,420 రూపాయలకు పైగా ఆదాయాన్ని సంఘ సభ్యులు: పొంది ఉన్నారు. మన జిల్లా నే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా లక్ష పైన ఆర్డర్స్ పొంది డెలివరీ చేయడం తో గిన్నిసు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు వారిచే మరియు వరల్డ్ రికార్డు యూనియన్ వారిచే 3 రకాల ప్రపంచ రికార్డ్స్ లను సొంతం చేసుకోవడం జరిగింది.రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు. చేతుల మీదుగా మెప్మ మిషన్ డైరెక్టర్ ఎన్ తేజ్ భరత్ ఐఎఎస్. గిన్నిసు బుక్ అఫ్ వరల్డ్ రికార్డు ను తీసుకోవడం జరిగింది.

# వైయస్సార్ జిల్లాలో గ్రామాలను గోల్డెన్ విలేజ్ లుగా తీర్చిదిద్దాలి..!!

- రెవెన్యూ సిబ్బంది. మరింత జవాబుదారి తనంతో పనిచేయాలి..
- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి..
- రెవెన్యూ సమస్యలపై డిఆర్ఓ, రెవెన్యూ డివిజన్ల అధికారులతో సమీక్ష సమావేశం..


కడప ,ఏప్రిల్ 2 : అక్షర టైమ్స్ (బ్యూరో)
వైయస్సార్ జిల్లాలో రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీల పరిష్కారానికి మరింత జవాబుదారి తనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ లో పిజిఆర్ఎస్ అర్జీలు, రెవెన్యూ సదస్సులు, రీ సర్వే, గ్రామసభలు, తదితర రెవెన్యూ సమస్యలపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజన్ల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ..పిజిఆర్ఎస్ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్రస్థాయిలో జిల్లా ర్యాంకింగ్ మరింత మెరుగుపడాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలపై మరింత చిత్తశుద్ధితో పనిచేసి సంతృప్త స్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. నాలుగు డివిజన్ల పరిధిలోని ఆర్డీవోలు ఆయా మండలాల్లోని గ్రామాలను ప్రణాళికాబద్ధంగా ఎంచుకొని సమస్యలను క్రోడీకరించుకొని రికార్డులన్నింటినీ రీవెరిఫై చేసి ఎటువంటి సమస్యలు లేని గోల్డెన్ విలేజ్ గా తీర్చిదిద్దాలన్నారు.ఇందుకోసం రెవెన్యూ సిబ్బందిని టీములుగా ఏర్పడి ఆయా గ్రామాల్లోని రెవెన్యూ సమస్యలను నిబద్ధతతో పరిష్కరించాలన్నారు. ఆయా డివిజన్ల ఆర్డీవోలు ఆరు నెలలు, ఒక సంవత్సరం పాటు ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించుకొని ఆయా సమస్యలపై పారామీటర్ లు తయారుచేసుకొని సర్వే నెంబరు ప్రకారం రెవెన్యూ రికార్డులను పరిశీలించి సమస్యలు లేని గ్రామాలుగా మార్చాలన్నారు. ప్రణాళికాబద్ధంగా ప్రతి ఒక్క గ్రామాన్ని రెవెన్యూ సిబ్బంది ఫీల్డ్ విజిట్ చేసి సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే



ప్రతి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ ఆడిట్ జరగాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా మండలాల్లో ఆయా గ్రామాలకు సంబంధించి వచ్చిన పిజిఆర్ఎస్ అర్జీలు అన్నింటినీ పరిశీలించి ఏ అంశాలకు సంబంధించిన అర్జీలు వచ్చాయో..క్రోడీకరించుకోవాలని సూచించారు. అర్జీలను నిశితంగా పరిశీలించి సమస్యను అర్థం చేసుకొని అనాలసిస్ చేసి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అలాగే రీసర్వే జరిగిన గ్రామాల్లో సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారులు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని పిపిటి ప్రజెంటేషన్ ఇవ్వాలన్నారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఉన్న మిగులు భూములు, చుక్కల భూములు, ప్రభుత్వ భూములు, ఫారెస్ట్ భూములు అన్ని సమస్యలకు పూర్తి పరిష్కారం చూపాలన్నారు ఈ సమావేశంలో డి.ఆర్.ఓ విశ్వేశ్వర నాయుడు,కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ పులివెందుల ఆర్డీవో చిన్నయ్య,బద్వేల్ చంద్రమోహన్, జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ, ,కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్,తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కడప జిల్లా వ్యాప్తంగా 16 మంది ఎస్ఐల బదిలీలు..!!

కడప, ఏప్రిల్. 2:-అక్షర టైమ్స్ (బ్యూరో)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్ ఎల్ బదిలీ చేస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ జిల్లాలో
- కడప ఎస్ బి లో ఉన్న హైమావతి జమ్మలమడుగు ఎస్ఐగా బదిలీ..
- జమ్మలమడుగు ఎస్ఐగా ఉన్న కల్పన కడప ఎస్ బి కి బదిలీ..
- సింహాద్రిపురం ఎస్సైగా ఉన్న తులసినాగ ప్రసాద్ కడప తాలూకా ఎస్సైగా బదిలీ చేయగా ఇక్కడ పనిచేస్తున్న ప్రదీప్ నాయుడు ఎస్బి కి బదిలీ...
- తొండూరు ఎస్సైగా ఉన్న పెద్దఓబన్న వల్లూరు ఎస్సైగా బదిలీ..
- ఎస్బి లో ఉన్న ఎస్ఐ అరుణ్ రెడ్డి ప్రొద్దుటూరు



PROCEEDINGS OF THE DY. INSPECTOR GENERAL OF POLICE, KURNOOL RANGE, KURNOOL
PRESENT: Dr. KOYA PRAVEEN, I.P.S.,
C.No.C1/02/2025
R.O.O.No.399 /2025
Date:01-04-2025

Sub :- POLICE – Kurnool Range – Transfers and postings of certain Sub-Inspectors of Police of YSR district, Kadapa - Orders – Issued.

Ref :- 1. G.O.Ms.No.106 Home (Ser.I) Dept, dtd.29.5.2007.
2. Proceedings C.No.C1/02/2025, dtd.01-04.2025 of the Police Establishment Board, Kurnool Range, Kurnool.

ORDER:
As per the recommendations made by the Police Establishment Board, Kurnool Range, Kurnool vide reference 2nd cited, the following Sub-Inspectors of Police are transferred and posted to their new places on administrative grounds with immediate effect.

| S. No. | Name of the SIs of Police Sri./Smt. | Present place of working | Transfer and posted to |
|---|---|---|---|
| 1 | P.Hymavathi | DSB, Kadapa | Jammalamadugu U/G PS |
| 2 | T.Kalpana | Jammalamadugu U/G PS | DSB, Kadapa |
| 3 | P.Tulasi Naga Prasad | Simhadripuram PS | Kadapa Taluk U/G PS |
| 4 | K.Pradeep Naidu | Kadapa Taluk U/G PS | DSB, Kadapa |
| 5 | B.Pedda Obanna | Thondur PS | Vallur PS |
| 6 | B.Arun Reddy | DSB, Kadapa | Proddatur Rural PS |
| 7 | M.Mahammad Rafi | Kalamalla PS | Sidhout PS |
| 8 | L.Thimothi | Kalamalla PS | Kalasapadu PS |
| 9 | B.Ghana Madduleti | Kalasapadu PS | Thondur PS |
| 10 | U.Y. Jayaramulu | RIMS U/G PS | Kalamalla PS |
| 11 | V.Mallikarjuna Reddy | DSB, Kadapa | Kadapa I Town U/G PS |
| 12 | J.Ravi Kumar | Badvel U/G PS | Simhadripuram PS |
| 13 | A.Vidya Sagar | Kondapuram PS | Kamalapuram PS |
| 14 | U.Pratap Reddy | Kamalapuram PS | Kondapuram PS |
| 15 | K.Jayarami Reddy (RPSI) | VR, Kadapa | Badvel U/G PS |
| 16 | S.Sreenivasulu (RPSI) | VR, Kadapa | DSB, Kadapa |

The Superintendent of Police, YSR district, Kadapa are instructed to relieve them immediately with instructions to report in their new places of postings and inform the dates of relief and reporting of the above SIs of Police to this office for record.

Deputy Inspector General
Kurnool Range, Ku[illegible]

To
The Superintendent of Police, YSR district, Kadapa.
Copy to ROO Book

రూరల్ ఎస్సైగా బదిలీ..
- కలమల్ల ఎస్సై ఉన్న మహమ్మద్ రఫీ సిద్దవటం ఎస్ఐగా బదిలీ..
- కలమల్ల ఎస్సైగా ఉన్న తిమోతి కలసపాడు ఎస్సైగా బదిలీ..
- కలసపాడు ఎస్ఐ ఘన మద్దిలేటి తొండూరు ఎస్సైగా బదిలీ...
- రిమ్స్ ఎస్సై జయరాములు కలమల్ల ఎస్సైగా బదిలీ...
- ఎస్బి లో ఉన్న మల్లికార్జున రెడ్డి కడప వన్ టౌన్ ఎస్ఐగా బదిలీ...
- బద్వేలు అర్బన్ ఎస్ఐ గా ఉన్న రవికుమార్ సింహాద్రిపురం ఎస్ఐగా బదిలీ...
- కొండాపురం ఎస్ఐ విద్యాసాగర్ కమలాపురం ఎస్సైగా బదిలీ చేయగా కమలాపురం ఎస్ఐ ప్రతాప్ రెడ్డి కొండాపురం ఎస్సైగా బదిలీ అయ్యారు...
- కడప వి.ఆర్ లో ఉన్న ఎస్సై జయరాంరెడ్డి బద్వేల్ అర్బన్ ఎస్సైగా బదిలీ...

కడప విఆర్ లో ఉన్న ఎస్ఎస్ శ్రీనివాసులు ఎస్బి ఎస్ఐ గా పోస్టింగ్...

# మీసాల. మునెయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్ టి యు జిల్లా..నాయకులు..!!

మైదుకూరు, ఏప్రిల్. 2:-అక్షర టైమ్స్
వైయస్సార్ జిల్లా ఖాజీపేట మండలంలో ఎస్ జి టి .గా పనిచేసి స్కూల్ అసిస్టెంట్(బయలాజికల్ సైన్స్) గా ప్రమోషన్ పొంది 31-03-2025 న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మైదుకూరు లో ఉద్యోగ విరమణ చెందిన మీసాల. మునెయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరై మునెయ్య కు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపినఎస్ టి యు జిల్లా ఆర్థిక కార్యదర్శి జి.రామమోహన్ , ఎస్ టి యు. జిల్లా కౌన్సిలర్ ఎం..వెంకటరామిరెడ్డి, ఖాజీపేట ఎస్ టి యు.అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి %వా%.కరీముల్లా, ఎం శ్రీనివాసులు. ఎస్ టి యు మండల ఆర్థిక కార్యదర్శి. ఎం.. నాగరాజు, జిల్లా ఎస్ టి యు నాయకులు జె. సుబ్బారెడ్డి,




జి.వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యవర్గసభ్యుల చే చమర్తికి ఘన సత్కారం..!!



రాజంపేట,ఏప్రిల్ .2:- అక్షరటైమ్స్
అన్నమయ్య జిల్లా. రాజంపేట స్థానిక న్యాయస్థానాల సముదాయల అవరణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు హనుమంత నాయుడు, మాజీ అధ్యక్షులు కొండూరు శరత్ కుమార్ రాజులు బుధవారం అన్నమయ్య జిల్లా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజును ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బార్అసోసియేషన్ అధ్యక్షులు హనుమంత నాయుడు, మాజీ అధ్యక్షులు కొండూరు శరత్ కుమార్ రాజులు మాట్లాడుతూ కోర్టు కాంప్లెక్స్,బార్ అసోసియేషన్ సొంతభవనాలకు రెవెన్యూ శాఖ అడ్డుపడుతుందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బార్ అసోసియేషన్ సొంత భవనాలకు కృషి చేయాలని కోరారు. న్యాయవాదులకు ఇంటి స్థలాలు మంజూరు చేయించి న్యాయవాదుల కాలనీకి కృషి చేయాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన జగన్మోహన్ రాజు స్థానిక బార్ అసోసియేషన్,కోర్టు భవనాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఏబి సుదర్శన్ రెడ్డి,సుబ్బయ్య, కాశి లతోపాటు పాటు మరి కొంతమంది న్యాయవాదులు పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
వై.యస్.ఆర్.కడప జిల్లా/అన్నమయ్య జిల్లా

# వైయస్సార్ జిల్లాలో ఐటి పార్కు ఏర్పాటుకు స్థల పరిశీలన..!!



కడప, ఏప్రిల్ 2:-అక్షర టైమ్స్ (బ్యూరో):-వైయస్సార్ జిల్లాలో ఐటి పార్కు ఏర్పాటు కోసం.. స్థానిక ఎమ్మెల్యే ఆర్. మాధవిరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. రిమ్స్ సమీపంలోని ప్రభుత్వ భూమిని పరిశీలించారు. కడప నగర శివార్లలోని పుట్లంపల్లె పంచాయతీ పరిధిలోని పాలకొండ వద్ద ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమికి సంబంధించి రికార్డులు, మ్యాపులను పరిశీలించారు. చుట్టూ పక్కల గతంలో ఇతరులకు కేటాయించిన ప్రభుత్వ స్థలాల వివరాలను కూడా జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అపరిశీలించిన భూమి ఐటి పార్కు ఏర్పాటుకు అనువుగా ఉంటుందని, అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పనకు, ఇతర వనరులను సమకూర్చుకునేందుకు ఆ ప్రాంతం చక్కగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో.. తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కడప తహశీల్దార్



# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ను కలిసిన వరల్డ్ ఛాంపియన్ తైక్వాండో అకాడమీ సభ్యులు..!!

- అమరావతి లో తైక్వాండో క్రీడను ప్రపంచ స్థాయి గుర్తింపుకు అవకాశం కల్పించాలని మంత్రికి వినతి..!!

అమరావతి,// రాయచోటి ఏప్రిల్. 2:-అక్షర టైమ్స్ (బ్యూరో)
అమరావతిలో తైక్వాండో స్టేడియం నిర్మాణం చేపట్టేందుకు, తద్వారా ఉత్తమ శిక్షకులు ద్వారా దేశంలోనే అత్యుత్తమ క్రీడాకారులను రానున్న కాలంలో ఒలంపిక్స్ లో పాల్గొనే విధంగా తైక్వాండో లో ప్రపంచ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దడానికి ప్రభుత్వ సహాయాన్ని అందించాలని అమెరికా నుండి వచ్చిన వచ్చిన తైక్వాండో అకాడమీ ప్రతినిధులు విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి క్రీడలకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు



అందించడానికి సంసిద్ధంగా ఉందని తెలిపారు.

# పండ్ల తోటలలో ఉద్యాన అధికారుల సాంకేతిక సూచనలు పాటించాలి..!!

## - ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి

సిద్ధవటం, ఏప్రిల్. 2:-అక్షర టైమ్స్
ఉద్యాన పంటలలో ముఖ్య భాగమైన పండ్ల తోటలైన మామిడి, చీని,నిమ్మ, దానిమ్మ, పుచ్చ మరియు దోసకాయాలలో ఉద్యాన శాఖ/వై స్ ర్ ఉద్యాన విశ్వవిద్యాలయం అందచేస్తున్న సాంకేతిక సూచనలను పండ్ల తోటలు సాగు చేసే రైతులు తప్పక పాటిస్తే అధిక ఉష్ణోగ్రతలు,గాలులు,చెదురు మొదురు వర్షాలు వంటి ప్రతికూల వాతావరణ మార్పులు ఏర్పడినప్పుడు మంచి దిగుబడిని పొందుతూ పంటను సమర్థవంతంగా కాపాడుకోవచ్చు.

మామిడి:- ఈ సంవత్సరం మామిడి లో పూత ఆలస్యంగా రావటం వలన పిందే కట్టడం అనుకున్న స్థాయిలో లేనప్పటికి,ఏర్పడిన పిందేను కాపాడుకోవటానికి ప్లానోఫిక్స్ ఏ2 మీ.లి.10 లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.ఈ సంవత్సరం తేనె మంచు పురుగు ఉధృతి తక్కువగా ఉన్నప్పటికీ బాక్టీరియా బంక తెగులు నివారణకు బ్లీతోస్ ఏ 3 గ్రా ం ప్లాంటమైసిన్ ఏ 0.2 గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.అధిక ఉష్ణోగ్రతలు,అకాల వర్షాలు,అధిక గాలులు వలన కాయ దెబ్బతినకుండా ఫ్రూట్ కవర్స్ తో సంరక్షించుకుంటే కాయ నాణ్యతగా ఉండీ మంచి ధర పలికే అవకాశం ఉంటుంది.50% సబ్సిడీ తో ఉద్యాన శాఖ ఫ్రూట్ కవర్ను అందచేస్తుంది.

చీని,నిమ్మ :- ప్రస్తుత సీజన్లో చీని,నిమ్మ లో కాయ బఠాణి నుండి మార్బల్ సైజు ఉన్నప్పుడు తామరపురుగు లేదా నల్లి ఆశించినప్పుడు ఫైప్రోనిల్ ఏ2 మీ.లి మరియు డైకోఫాల్ ఏ 1. మీ లి లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.అలాగే కాయ నాణ్యత పెరగడానికి 13:0:45ఏ10 గ్రా ం ఫార్ములా-4 ఏ 3గ్రా లీటర్ నీటికి కలిపి వాడుకోవాలి.నీటి తడులు మరియు ఎరువులు సమపాలనలో అందిస్తూ సేంద్రియ ఎరువులు,ట్రైకోడెర్మా,సూడోమోనాస్ వాడటం వలన వేరుకుళ్లు తెగులును అరికట్టవచ్చు .దానిమ్మ:- మార్చి నుండి మే నెలలో చెదురు మొదురు వర్షాల వలన బాక్టీరియా ఆకు మచ్చ తెగులు ఆశించి దిగుబడి మరియు నాణ్యతను గణనీయంగా దెబ్బతీస్తుంది.దీని నివారణకు కోసైడ్ ఏ 3 గ్రా లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.దానిమ్మ లో కూడా ఫ్రూట్ కవర్స్ వాడటం వలన నాణ్యత పెరుగుతుంది.అరటి:-



ప్రస్తుతం అరటి గెలలు వేసి కొత్త దశకి చేరుకుంటున్నందున డ్రిప్ ద్వారా పోటాష్, కాల్షియమ్ నైట్రేట్ ఎరువులు మరియు సూక్ష్మ పోషకాలు అందించాలి.అరటి గెలలకు కూడా బంచ్ కవర్స్ ఏర్పాటు చేసుకుంటే తామరపురుగు సోకదు.అలాగే ఎక్కువ గాలుల నుండి అరటి చెట్లను కాపాడుకోవటానికి పోట్లు ఏర్పాటు చేసుకుంటే గెలల మీద ఉన్న చెట్లు పడిపోకుండా కాపాడుకోవచ్చుపుచ్చ,దోస:- పుచ్చ,దోస పిందె మరియు కాయ ఎదుగుదల దశ లో ఉంది.డ్రిప్ ద్వారా పోటాష్ ఎరువులని సమపాలన లో అందిస్తూ సూక్షపోషకాలైన బోరాన్,కాల్షియమ్ నైట్రేట్ వాడటం వలన కాయ పగుళ్లు లేకుండా మంచి సైజు,నాణ్యత పెరిగి మంచి ధర లభించే అవకాశం ఉంటుంది.ఉద్యాన పంటలలో సాంకేతిక సలహాలు,సూచనలపైనా రైతు సేవ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి శిక్షణ అందించటం జరుగుతుంది.ఉద్యాన రైతులు వారి సంబంధిత రైతు సేవ కేంద్రాల లో ని సిబ్బందిని కలిసి సలహాలు పొందవచ్చు.మెరుగైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ మంచి దిగుబడిని పొందాలని ఉద్యాన ఉద్యాన రైతులను ఉద్దేశించి తెలియచేసారు ఉద్యాన అధికారి,బద్వేల్ జయ భరత్ రెడ్డి తెలిపారు

# కేంద్ర మంత్రి నితిన్ గట్కారి తో సాయి లోకేష్ భేటీ ..!!



రాజంపేట ఎప్రిల్ .2:- అక్షరటైమ్స్
కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ ఘట్కరితో అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్,రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురుద్దేశ్వరి, రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డితో కలిసి ఢిల్లీలో మంత్రితో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా కడప నుంచి రేణిగుంటకు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతిని రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని త్వరితగతిన రహదార్లను మరమ్మతులు చేయాలని ప్రధానంగా కడప రేణిగుంటకు నాలుగు లైన్ల రహదారి మంజూరైనదని వాహనాల రద్దీ కారణంగా ఆరు లైన్లకు మార్చి ఆరులైన్ల రహదారుల పనులను చేపట్టాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు .మంత్రి సానుకూలంగా స్పందించారు

# సోమశిల వెనుక జలాల తో ఒంటిమిట్ట చెరువును నింపి. రైతులను ఆదుకోవాలి..!!

– ఎం వి సుబ్బారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి.

కడప, ఏప్రిల్. 2: –అక్షర టైమ్స్

వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్ట మండలంలోని ఒంటిమిట్ట చెరువును ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు దారుల సంఘం వైస్ చైర్మన్ కట్టా యానాదయ్యతో కలిసి, పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత ఏడు ఎనిమిది సంవత్సరాల నుండి సోమశిల వెనుక జలాల నుండి ఎత్తిపోతల పథకం ద్వారా ఒంటిమిట్ట చెరువుకు నీరు తీసుకురావాలని అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎత్తిపోతల పథకంలో నాసిరకం పనుల వల్ల గత ఏడు ఎనిమిది సంవత్సరాల కాలంలో దాదాపు పదిసార్లు పైపులైను మరమ్మత్తులకు గురి కావడం అత్యంత బాధాకరం, ఒంటిమిట్ట చెరువులో నీరు నింపడం ద్వారా చెరువు ఆయకట్టు దాదాపు 1450 ఎకరాలు రైతులు సాగు చేసుకునేందుకు అవకాశం కలగడంతో పాటు ఆరేడు గ్రామాలకు తాగునీరు కొరత లేకుండా ఉంటుందన్నారు.



పరోక్షంగా భూగర్భ జలాలు పెరగడంతోపాటు బోర్ల ద్వారా 1000.ఎకరాలు సాగులోనికి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సంవత్సరం ఖరీఫ్లో తగినంత వర్షపాతం లేకపోవడం, రబీలో సాగు చేసిన పంటలు వచ్చిన అకాల వర్షాలతో పంట దిగుబడిలో సగం కూడా దిగుబడి లేక రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఈ సమయంలో చెరువులో నీరు ఉండి ఉంటే రైతులకు ఈ కష్టం వచ్చేది కాదన్నారు. కావున ఇప్పటికైనా రైతులు నష్టపోకుండా ఉండాలంటే చెరువులో శాశ్వతంగా నీరు నింపేందుకు ఎత్తిపోతల పథకం పైపులైను పనులను నాణ్యతగా నిర్మించి, మరమ్మతులకు గురికాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి , కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో శివ, టి వెంకటయ్య, ప్రసాద్ బాబు, వెంకట్రామయ్య, నాగరాజు, తులసి రెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఒంటిమిట్ట మండలం ఎమ్మార్వో రమణమ్మ కు వినతి పత్రాన్ని అందజేశారు. తప్పనిసరి రైతులను ఆదుకోవాలని ఆయన తెలియజేశారు...



# డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ కు ఘన సన్మానం..!!

నందలూరు, ఏప్రిల్ 2:– అక్షరటైమ్స్

అన్నమయ్య జిల్లా నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లి బాలికల జూనియర్ కళాశాల (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్) లో ఆంగ్ల అధ్యాపకులుగా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన డాక్టర్ మీసరగండ నాగేంద్ర ప్రసాద్ ఘన సన్మానం అందుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలలిత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు నాగేంద్ర ప్రసాద్ శ్రీదేవి దంపతులను శాలువా, గజమాలలు, జ్ఞాపికలు, పంచరత్న పద్యాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాయామ విద్య పరిశీలకులు భానుమూర్తి రాజు, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం మాజీ అధ్యక్షులు జీవీ నారాయణరెడ్డి, నందలూరు రాజంపేట పుల్లంపేట ఒంటిమిట్ట మండలాలకు చెందిన విద్యాశాఖ అధికారులు నాగయ్య, అనంతకృష్ణ, రఘునాథరాజు, చక్రధర రాజు, ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు రమణయ్య శెట్టి, శివరామ ప్రసాద్, సుచరిత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు, శివ మోహన్



తదితరులు, పరిసర మండలాలకు చెందిన ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగు పండితులు, కవి, గంగనపల్లి వెంకటరమణ రచించిన పంచరత్న పద్యాలను సభాముఖంగా ఆలపించగా ప్రధానోపాధ్యాయురాలు, ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కలిసి జ్ఞాపికను అందించారు.

# రెవిన్యూ అధికారులు పనితీరు మెరుగుపరచుకోవాలి..!!

– రెవెన్యూ చట్టాలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలి

రాజంపేట, ఏప్రిల్. 2: –అక్షర టైమ్స్

రెవిన్యూ అధికారులు తమ పనితీరు మెరుగుపరచుకొని, ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అన్నమయ్య జిల్లా రాజంపేట మండలపరిధిలోని బోయనపల్లిలోని అన్నమాచార్య యూనివర్సిటి ఆడిటోరియంలో బుధవారం సబ్ కలెక్టర్ నైదియాదేవి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, డీటిలు, ఆర్ఐలు, మండల సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలతో నిర్వహించిన రెవెన్యూ అంశాలు, వివిధ చట్టాలపై డివిజన్ స్థాయి 2వ రెవెన్యూ అధికారుల ఒకరోజు శిక్షణా (వర్క్ షాప్) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పిజిఆర్ఎస్ పిర్యాదులు, రీసర్వే ప్రగతి, మంజూరైన పొసెషన్ సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్ పురోగతి, హౌస్ సైట్స్ రీవెరిఫికేషన్ పురోగతి, పెండింగ్ లో ఉన్న భూమి అన్యాక్రాంతం, భూ సేకరణ, కోర్టు కేసులు, నివాస యూనిట్ల ద్వారా అభ్యంతరం లేని ప్రభుత్వ భూమిపై ఆక్రమణల క్రమబద్ధీకరణ, అసైన్మెంట్ భూములు కేటాయింపు తదితర రెవెన్యూ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో అవగాహన కల్పించారు. అలాగే క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలలో తీసుకోవాల్సిన చర్యలపై సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలు వెలిబుచ్చిన సందేహాలకు అనుమాన నివృత్తి చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ... రెవిన్యూ అధికారులు. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని ముందుకు వెళ్లగలిగినప్పుడే శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఇందులో భాగంగా డివిజన్ కు సంబంధించి మొత్తంగా 7229 ఫిర్యాదులు అందగా ఇప్పటివరకు 6982 సమస్యలను పరిష్కరించారని కేవలం 247 ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయన్నారు. వీటిని కూడా నిర్ణీతకాల పరిమితి లోపు నాణ్యతగా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా ఐదు అంశాలకు సంబంధించి దరఖాస్తులు ఎక్కువగా అందాయని.. ఇందులో రెవిన్యూ రికార్డులలో ఎంట్రీల దిద్దుబాటు, మ్యుటేషన్స్, ల్యాండ్ గ్రాబింగ్, రీ సర్వే అభ్యర్థనలు,




ప్రభుత్వ భూముల ఆక్రమణ లపై ఫిర్యాదులు అందాయన్నారు. రెవెన్యూ సదస్సులలో అందిన 4182 దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించారన్నారు. పిజిఆర్ఎస్, రెవెన్యూ మరియు రీ సర్వే దరఖాస్తుల సమస్యల పరిష్కారంలో జిల్లాలో రాజంపేట డివిజన్ ప్రథమ స్థానంలో ఉందని ఇందుకు చొరవ చూపిన సబ్ కలెక్టర్, తాసిల్దారులు మరియు ఇతర అధికారులందరినీ అభినందిస్తున్నామన్నారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల అంశంలో నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి చట్ట ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. మండలాలలో ప్రభుత్వ భూములకు తగిన రక్షణ కల్పించాలన్నారు. కోర్టు కేసులలో ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు చేయాలన్నారు. గ్రామాలలో రీ సర్వే చేయాల్సి వచ్చినప్పుడు.. వీఆర్వో, వీఆర్ఏలు సమన్వయంగా పనిచేయాలన్నారు. వీరి పనితీరును తాసిల్దార్ మరియు మండల సర్వేయర్లు ఏ రోజు కా రోజు తగిన పర్యవేక్షణ చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ... రెవిన్యూ అంశాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ కు సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్ల జారీలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సర్వేకు సంబంధించి గ్రౌండ్ ట్రూథింగ్, పిఓటి లలో లక్ష్యాలను చేరుకోవాలన్నారు

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నైదియాదేవి మాట్లాడుతూ... రెవిన్యూ సిబ్బంది కలిసికట్టుగా పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతామన్నారు. రెవెన్యూ అంశాలలో పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, గ్రామాల్లో తమ పరిధిలో లేని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు

# ఆమోదయోగ్యమైన పెన్షన్ విధానం, పిఆర్సీ, ఐఆర్ పై నిర్ణయం ఎప్పుడు..?



కడప, ఏప్రిల్. 2: –అక్షర టైమ్స్

సిపిఎస్/ జిపిఎస్ స్థానంలో ఆమోదయోగ్యమైన పెన్షన్ విధానం అమలు, 12వ పిఆర్సీ కమిటీ ఏర్పాటు, అధికారంలోకి వచ్చిన వెంటనే మధ్యంతర భృతి(ఐ.ఆర్) ప్రకటిస్తామన్న ప్రభుత్వ మేనిఫెస్టో హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు మల్లు రఘునాథ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు కడప కలెక్టరేట్ ఎదుట జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎస్ఎండి ఇలియాస్ భాష అధ్యక్షతన బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఫ్యాప్టో రాష్ట్ర పరిశీలకులుగా హాజరైన రఘునాథరెడ్డి మాట్లాడుతూ 12 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు చాలా కాలంగా కోరుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించనందున వాటి సాధన కోసం రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలు 30 వేల కోట్లు ఉండగా ఇటీవల రెండు విడతలుగా 7300 కోట్లు చెల్లించారని, ఇంకనూ చెల్లించవలసిన 11వ పిఆర్సీ, డి.ఎ, సరెండర్ లీవ్, సిపిఎస్ ఉద్యోగుల బకాయిలతో కలిపి దాదాపు 23 వేల కోట్లు ప్రభుత్వం చెల్లించవలసి ఉందని వెంటనే చెల్లింపులకు సంబంధించి రోడ్ మ్యాప్ ప్రకటించి బకాయిల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే 2024 జనవరి నుండి ఇప్పటివరకు మూడు విడతల డిఏలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే డిఏల మంజూరుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. 2004 సెప్టెంబరు 1వతేదీ ముందు నియామక ప్రక్రియ ప్రారంభం అయిన వారిని పాత పెన్షన్ విధానం లోకి తీసుకోవచ్చని కేంద్రప్రభుత్వం ఇచ్చిన మెమో. 57 ను సైతం అమలు చేయని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ, ఏ ఐ ఎస్ టి ఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి నరసింహారెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏకీకృత సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించి, పర్యవేక్షణాధికారి పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయవలసిన ప్రభుత్వం నిర్లిప్త ధోరణితో వ్యవహరిస్తోందన్నారు. 70 సం%శ్రీశ్రీ% లు దాటిన పెన్షనర్లకు 10%, 75 సం%శ్రీశ్రీ%లు నిండిన పెన్షనర్లకు15% అడిషనల్ క్వాంటం పెన్షన్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ రాజ్ యాజమాన్యంలో కారుణ్య నియామకాల ప్రక్రియ తీవ్ర జాప్యం జరుగుతోందని వెంటనే కలెక్టర్ పూల్ ద్వారా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలుగు భాషా ప్రయుక్త రాష్ట్రమైన మన రాష్ట్రంలో తెలుగు మాధ్యమం కొనసాగించాలని పోరాటం చేయాల్సి రావడం శోచనీయమన్నారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని లేకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ జనరల్ రాళ్ళపల్లె అబ్దుల్లా, కో చర్మంలో వెంకటసుబ్బా రెడ్డి రామచంద్ర బాబు, మాదన విజయకుమార్ శ్యామలాదేవి శ్రీనివాసుల రెడ్డి, ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు లక్ష్మి రాజా, శ్యాంసుందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, కె.సురేష్ బాబు, కె.బాల గంగిరెడ్డి, జిల్లా నాయకులు సంగమేశ్వర్ రెడ్డి, బి.రాజు, వీరాంజనేయ రెడ్డి, ఖాదర్ బాషా, మరియు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బి.మఠం మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాను..!!





వైయస్సార్ కడప జిల్లా జడ్పీ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి

బ్రహ్మంగారిమఠం, ఏప్రిల్. 2: – అక్షర టైమ్స్ (బ్యూరో)

వై.యస్.ఆర్ కడప జిల్లా జడ్పీ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా ముత్యాల రామగోవింద రెడ్డిమొట్టమొదటిసారి గా బి.మఠం మండల కేంద్రానికి విచ్చేసి శ్రీ పోతులూరివీరబ్రహ్మేంద్రస్వామిఆలయంలో స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించి బి.మఠం ఎంపీపీ సి వీరనారాయణ రెడ్డి అద్యక్షతన ఏర్పాటు చేసిన మఠం మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిదిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ బి.మఠం మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాము అని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి అని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల,నియోజకవర్గ వై.యస్.ఆర్.సిపి నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్ లు ఎంపీటీసీ లు ,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కడప నగర సమగ్రాభివృద్ధికి సిపిఐ ఉద్యమం..!!

- టిడ్కో ఇళ్ళు, ఇళ్ల స్థలాల కై
- 7 న కలెక్టరేట్ వద్ద సామూహిక నిరాహార దీక్షలు....
- నగర కార్యవర్గ సమావేశం లో సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ.

కడప, ఏప్రిల్. 2: –అక్షర టైమ్స్



వైఎస్ఆర్ జిల్లాలోని నిరుపేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద ఈనెల 7వ తేదీన సామూహిక నిరాహార దీక్షలు చేపట్టినట్లు సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ పేర్కొన్నారు.

సిపిఐ కార్యాలయంలో నగర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వెంకట శివ మాట్లాడుతూ కడప నగర సమగ్రాభివృద్ధి కోసం పాలక ప్రభుత్వాల నుండి నిధుల కేటాయింపులకై సిపిఐ ఉద్యమ కార్యాచరణ చేపట్టినట్లు వారు తెలిపారు. తొమ్మిది నెలల కూటమి ప్రభుత్వ పాలనలో నగర అభివృద్ధికి ఇంతవరకు ఏ విధమైన నిధుల కేటాయింపులు లేకపోవడం దారుణమన్నారు. కుర్చీల కుమ్ములాటలో నగరాభివృద్ధి అంశాలు నగరపాలక జనరల్ బాడీ సమావేశంలో చర్చలు జరపకుండా , సమావేశాలు సక్రమంగా నిర్వహించకుండా మొక్కుబడిగా స్టాండింగ్ కౌన్సిల్ నిర్వహించుకుంటూ మమ అనిపిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల ద్వారా అధిక ధరలు, పన్నుల భారం వల్ల ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తొమ్మిది నెలల కూటమి పాలన లో పింఛన్ల పంపిణీ మినహా మరో ఏ ఇతర సంక్షేమ కార్యక్రమం లేదన్నారు. ఎన్నికలప్పుడు కూటమి ప్రభుత్వం చెప్పిన మూడు సెంట్ల ,2 సెంట్ల ఇళ్ల స్థలాలకు సంబంధించిన అర్జీలు స్వీకరణ, విచారణ, లబ్ధిదారుల ఎంపికకు ఇంతవరకు నిర్దిష్ట కార్యాచరణ ప్రభుత్వం వద్ద లేకపోవడం దారుణమన్నారు. సచివాలయాల్లో, రెవెన్యూ కార్యాలయాల్లో సిపిఐ ఆందోళనల సందర్భంగా ఇచ్చిన అర్జీలకు దుమ్మెక్కుతున్నది తప్పితే ఎంక్వయిరీ జరగలేదన్నారు. సరోజినీ నగర్, చలమారెడ్డి పల్లె వద్ద నిర్మించిన టిడ్కో ఇళ్ళకు మౌలిక వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి ఖర్చు చేయలేదన్నారు.లబ్ధిదారులకు ఇవ్వకుండా అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న లోపభుయిష్టమైన విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆందోళనలో భాగంగా ఈనెల 7వ తేదీన కలెక్టరేట్ వద్ద చేపట్టిన సామూహిక నిరాహార దీక్ష లో టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులు, నగరంలో 2 సెంట్ల ఇళ్ళ స్థలాలకు అర్హులైన వారందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## పాలీసెట్ ఏపీ ఆర్ జెసి. ప్రవేశ పరీక్షలకు ఉచిత కోచింగ్ అడ్మిషన్ లు ప్రారంభం..!!



పులివెందుల, ఏప్రిల్. 2: –అక్షర టైమ్స్ (బ్యూరో)

వైఎస్ఆర్ జిల్లా.. పులివెందుల నియోజవర్గంలోని స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం చే గత 16 సంవత్సరాలు గా పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశ పరీక్షల కొరకు నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్ అడ్మిషన్ లు బుధవారం రవణప్ప సత్రం పాఠశాలలో ప్రారంభమయ్యాయి అని ఈ అవకాశాన్ని 10 వ తరగతి పరీక్షలు రాసిన గ్రామీణ,పట్టణ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సుబ్బారెడ్డి, క్రిష్ణారెడ్డి, అమర్ నాథ్ రెడ్డి,విజయానందన్ రెడ్డి,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు కోరారు. ఈ కార్యక్రమం లో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, గంగా వరప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ ఇన్స్పెక్టర్ కు సన్మానం చేసిన సిపిఐ , ఏఐటీయూసీ నాయకులు..!!

కొండాపురం. ఏప్రిల్. 2: – అక్షర టైమ్స్



వైయస్సార్ కడప జిల్లా. రైల్వే కొండాపురం ఎస్సైగా పనిచేసి ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా కమలాపురం కు బదిలీ అవుతున్న సందర్భంగా విద్యాసాగర్ కు మండల పోలీస్ స్టేషన్ లో పూలమాలతో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ కార్యదర్శి మనోహర్ బాబు, ఏఐటియూసీ ప్రధాన కార్య దర్శి పి.వెంకటరమణ, మండల అధ్యక్షుడు టి. సుబ్బారావు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి..!!



విజయవాడ , రాయచోటి. ఏప్రిల్ 2: –అక్షర టైమ్స్ (బ్యూరో)

సమస్యల రహిత సమాజం కోసం నిరంతర కృషి చేయడం జరుగుతుందని, ప్రజలకు వారి సమస్యల పట్ల దృక్పథాల్లో మార్పు రావాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. విజయవాడ లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను స్వీకరించి పరిష్కరించడం జరిగింది.

## వైఎస్ఆర్ సిపి దశరథరామిరెడ్డి మాతృమూర్తి మృతికి ఘన నివాళి..!!

– వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి, ఏప్రి. 2: –అక్షర టైమ్స్

వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథరామిరెడ్డి మాతృమూర్తి పోలంరెడ్డి నాగమ్మమృతికి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి నివాళులర్పించారు. రాయచోటి పట్టణం ఎస్ ఎన్ కాలనీలోని వారి నివాసంలో నాగమ్మ భౌతిక కాయాన్ని శ్రీకాంత్ రెడ్డి సందర్శించారు. ఆమె మృతిపట్ల సంతాపం తెలిపి దశరథ రామిరెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మాజీ డీసీసీబీ డైరెక్టర్ సేర్ వెంకట్రామిరెడ్డి,వైస్ ఎంపిపి సమరసింహ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్, ఫయాజ్ అహమ్మద్, షబ్బీర్, ఇర్ఫాన్,సుగవాసి శ్యామ్ సంబేపల్లె మండల నాయకులు ఆవుల వేణు గోపాల్ రెడ్డి,వివి ప్రతాప్ రెడ్డి, వాసుదేవవరెడ్డి,సర్పంచ్ దండు నాగభూషన్ రెడ్డి , యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అనూషను అభినందించిన క్రీడా శాఖ మంత్రి మండిపల్ రాంప్రసాద్ రెడ్డి..!!

– క్రీడాకారులకు అండగా ఉంటామని మంత్రి హామీ



విజయవాడ, రాయచోటి. ఏప్రిల్. 2: –అక్షర టైమ్స్ (బ్యూరో)

సాఫ్ట్ టెన్నిస్ కీడ్రాకారిణి ఎన్.అనూష ను విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం కలిశారు. అనూష గ్రేటర్ నోయిడాలో మార్చి 26వ తేదీ వరకూ జరిగిన ఫస్ట్ సౌత్ ఏషియన్ సాఫ్ట్ టెన్నిస్ చాంపియన్ షిప్ టీమ్ ఈవెంట్లో గోల్డ్ మెడల్, ఇండివిద్యువల్ డబుల్స్లో బ్రాంజ్ మెడల్, మిక్స్డ డబు ల్స్లో బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి అనుషను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే క్లీన్ ఎయిర్ సిటీగా కడప..!!

కడప, ఏప్రిల్. 2: –అక్షరటైమ్స్




రాష్ట్రంలో అత్యంత తక్కువ కాలుష్యం ఉన్న నగరంగా కడప నిలిచినట్లు కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ తెలిపింది. ఇక్కడ 10 పీఎం స్థాయిలో 42 పాయింట్లు ఉన్నట్లు వెల్లడించింది. ఆ తర్వాత 52 పాయింట్లతో నెల్లూరు రెండో స్థానంలో ఉండగా కర్నూలు, ఒంగోలు (56) మూడో స్థానంలో నిలిచాయి. అత్యంత కాలుష్య నగరంగా విశాఖపట్నం (120) నిలిచింది. అమరావతిలో ఎలాంటి పరిశ్రమలు, నిర్మాణాలు లేకపోయినా కాలుష్యం 71 పాయింట్లుగా నమోదైంది. వారు తెలియజేశారు.

## సుగుమంచి పల్లె గ్రామం వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పలువురికి గాయాలు..!!



కొండాపురం, ఏప్రిల్. 2: –అక్షర టైమ్స్

వైయస్సార్ కడప జిల్లా కొండాపురం మండలం సుగుమంచి పల్లె గ్రామం వద్ద బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు.. కొండాపురం మండలం ఎర్రగుంట్ల నుంచి తాడిపత్రికి వెళ్తున్న ఆటో సుగుమంచి పల్లె వద్దకు రాగానే ముందు టైరు పగిలి ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. వీరిని చికిత్స కోసం 108 వాహనంలో తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

# గుండెపోటుతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ సతీమణికి చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ..!!

- అంకిత భావంతో విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బంది మరణించడం భాదాకరం....
- పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం..
- జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ..



రాయచోటి, ఏప్రిల్ 2:-అక్షర టైమ్స్ (బ్యూరో )

అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ డివిజన్ పరిధిలోని పెనగలూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ 2002 బ్యాచ్ హెడ్ కానిస్టేబుల్ (404) నీరుకట్ట గురుమూర్తి, 24-2-2025 వ తేదీన గుండెపోటుతో మరణించారు, వారి సతీమణి, శ్రీమతి ఎన్. అమరావతి కి ఐడీఆర్ఎఫ్ ఫండ్ నుండి రూ. 1,00,000 , (ఒక లక్ష రూపాయలు) చెక్కును జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ , జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ సతీమణి, వారి కుటుంబ సభ్యులతో ఎస్పీ మాట్లాడారు. వారి పిల్లల చదువుల గురించి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. అటువంటి వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. మనం అందరం ఒక పోలీసు కుటుంబమని ఏదైనా సమస్య వచ్చిన, ఏ సహాయం కావాలన్నా తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. వాటిపై తక్షణం స్పందించి ఆ సమస్య పరిష్కరానికి తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ బి.కృష్ణుడు , మృతుడి భార్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# ఘనంగా గీతాంజలి డిగ్రీ కళాశాల 16 వ వీడ్కోలు వేడుకలు..!!






రాజంపేట ఎప్రిల్ .2:- అక్షరటైమ్స్

అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణంలోని గీతాంజలి డిగ్రీ కళాశాల అవరణంలో బుధవారం 16 వ వీడ్కోలు వేడుకలు అధినేత ఎస్ వి. రమణ,డైరెక్టర్ వినయ్ కుమార్, ప్రిన్సిపాల్ సుబ్బరాయుడు అధ్యక్షతన 500 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో 23,24,25 సంవత్సరాలలో తరగతి, సంవత్సరం ప్రకారం ఉత్తమ విద్యార్థిని,విద్యార్థులకు, క్రికెట్, కబడ్డీ, కోకో, ఫుట్ బాల్ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విజేతలకు గీతంజలి కళాశాల అధినేత ఎస్ వి రమణ బహుమతులు ప్రధానం చేశారు ఈ సందర్భంగా ఎస్ వి రమణ మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు భవిష్యత్ లో విద్యార్థినీ విద్యార్థులు అత్యుత్తమ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పేరు,ప్రతిష్టలుతీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఒంటిమిట్టలో తాత్కాలిక రైళ్లు నిలపాలని కేంద్రమంత్రికి ఎంపీ మిథున్ రెడ్డి లేఖ..!!

రాజంపేట ఎప్రిల్. 2:-అక్షర టైమ్స్

అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గ పరిధిలోని ఎకశిల నగరం ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ అనుసంధానం చెసుకుని నడిచే రైళ్లను తాత్కాలికంగా నిలపాలని రైల్వే బోర్డ్ అధ్యక్షులు సతీష్,మినిస్టర్ ఆఫ్ రైల్వేస్ అశ్విని వైష్ణవ్ లకు తిరుమల, వెంకటాద్రి, రాయలసీమ,గుంటూరు ఎక్స్ప్రెస్ రైళ్లను రాములూరి బ్రహ్మోత్సవాలు కళ్యాణోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఒంటిమిట్టలో నిలపాలని ఎంపీ మిథున్ రెడ్డి లేఖ సమర్పించారని గుంతకల్ డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు



P.V. MIDHUN REDDY
MEMBER OF PARLIAMENT, LOK SABHA
RAJAMPET CONSTITUENCY
ANDHRA PRADESH

FLOOR LEADER, YSRCP (L.S.)
MEMBER
•STANDING COMMITTEE ON FINANCE
•CONSULTATIVE COMMITTEE ON HOME AFFAIRS

Date: 01 April, 2025

Respected Ashwini Vaishnaw Ji,

Sub: Temporary stoppage for trains at Vontimitta during Brahmotsavam from 05 to 15 April, 2025

Vontimitta Kodandarama Swamy Temple is an example of Vijayanagara architectural style, is dated to the 16th century. It is stated to be the largest temple in the region. The temple and its adjoining buildings are one of the centrally protected monuments of national importance. In this temple the Sri Rama Navami Bramhotsavams are officially celebrated by the Government of Andhra Pradesh since 2015.

Many pilgrims from both the telugu states will be visiting during this auspicious occasion of Navami celebration and to see the marriage ceremony of Sri Kondandarama Swamy in the month of April. This year the bramhotsavams are planned from April 5th to 15th with kalyanotsavam on 11.04.2025 Friday where a huge public will turn out for the occasion.

The following trains pass through Vontimitta and are convenient for the pilgrims visiting the temple.

1. 18521/2 HX-VSKP-HX Tirumala Exp
2. 17262/1 TPTY-GNT-TPTY Tirupati-Guntur-Tirupati Exp
3. 12798/7 CTO-KCG-CTO Venkatadri Exp
4. 12793/4 TPTY-NZB-TPTY Rayalaseema Exp

In this regard, I request you to provide temporary stoppage for these trains at Vontimitta railway station during the Bramhotsavam time (5th to 15th April) which will benefit a lot of public arriving for the same.

With profound regards

Yours sincerely

(P.V. Midhun Reddy)

Shri Ashwini Vaishnaw,
Hon. Minister for Railways,
Government of India, New Delhi.

5, Gurudwara Rakab Ganj Road New Delhi - 110001 | E-mail: midhun.reddy@sansad.nic.in, Tel:

# రెవెన్యూ అధికారుల పనితీరే ప్రభుత్వ పనితీరుకు ప్రామాణికం..!!



- రెవెన్యూ మరియు సర్వే శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి.....
- ......జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి, ఏప్రిల్. 2:-అక్షర టైమ్స్ (బ్యూరో )

రెవిన్యూ అధికారుల పనితీరే ప్రభుత్వ పనితీరుకు ప్రామాణికమని రెవెన్యూ మరియు సర్వే శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రాయచోటి పట్టణంలోని సుధా ఫంక్షన్ హాల్ లో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో... రాయచోటి డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, డీటిలు, ఆర్ఐలు, మండల సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలతో రెవెన్యూ అంశాలపై డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారుల సదస్సు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పిజిఆర్ఎస్ పిర్యాదులు, రీ సర్వే ప్రగతి, మంజూరైన పొసెషన్ సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్ పురోగతి, హౌస్ సైట్స్ రీవెరిఫికేషన్ పురోగతి, పెండింగ్ లో ఉన్న భూమి అన్యాక్రాంతం, భూ సేకరణ, కోర్టు కేసులు, నివాస యూనిట్ల ద్వారా అభ్యంతరం లేని ప్రభుత్వ భూమిపై ఆక్రమణల క్రమబద్ధీకరణ, అసైన్మెంట్ భూములు కేటాయింపు తదితర రెవెన్యూ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గుర్రంకొండ తాసిల్దార్ ఈ సమావేశంలో అవగాహన కల్పించారు. అలాగే క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలలో తీసుకోవాల్సిన చర్యలపై సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలు వెలిబుచ్చిన సందేహాలకు అనుమాన నివృత్తి చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... రెవెన్యూ అధికారుల పనితీరును ప్రజలందరూ పరిశీలిస్తూ ఉంటారని రెవెన్యూ సిబ్బంది పనితీరు రాష్ట్ర పనితీరుగా ప్రజలు భావిస్తారని పేర్కొన్నారు. చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. ప్రభుత్వ భూములు ఎట్టి పరిస్థితులలో అన్యాక్రాంతం కాకూడదని ఆదేశించారు. ఈ సర్వే కి ముందు ఫ్రీ సర్వే తర్వాత ప్రభుత్వ భూమి లో ఎటువంటి మార్పు రాకూడదని స్పష్టం చేశారు. హౌసింగ్ పట్టాల హరి వెరిఫికేషన్ ప్రక్రియలో ఎటువంటి తప్పులు జరగరాదని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రజలలోకి తీసుకెళ్లి వారందరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు గుర్తించాల్సిన భూముల విషయంలో ఏమైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించారన్నారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల అంశంలో నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి చట్ట ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. మండలాలలో ప్రభుత్వ భూములకు తగిన రక్షణ కల్పించాలన్నారు. కోర్టు కేసులలో ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు చేయాలన్నారు. గ్రామాలలో రీ సర్వే చేయాల్సి వచ్చినప్పుడు.. వీఆర్వో, గ్రామ సర్వేయర్లు సమన్వయంగా పనిచేయాలన్నారు. వీరి పనితీరును తాసిల్దార్ మరియు మండల సర్వేయర్లు ఏ రోజు కా రోజు తగిన పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ... రెవెన్యూ సిబ్బంది చేపడుతున్న వివిధ కార్యక్రమాలలో రకరకాల అనుమానాలు వస్తాయని వాటన్నిటిని ఈ సదస్సు ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. పూర్తి అయిన ప్రతి పనిలో రిమార్క్స్ కాలమును తప్పనిసరిగా వాడి సంబంధిత అంశాలను చేర్చాలని ఆదేశించారు. రెవిన్యూ అంశాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ కు సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్ల జారీలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సర్వేకు సంబంధించి గ్రౌండ్ ట్రూథింగ్, పిఓటి లలో లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ... మార్చి 25,26వ తారీకులలో జరిగిన మూడవ కలెక్టర్ల సదస్సులో అన్నమయ్య జిల్లాకు ఏడవ ర్యాంకు వచ్చిందని గౌరవ జిల్లా కలెక్టర్ దిశ నిర్దేశం వాళ్ళనే ఈ ర్యాంకు మన అన్నమయ్య జిల్లా సాధించగలిగిందని పేర్కొన్నారు. రెవెన్యూ అంశాలలో పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, గ్రామాల్లో తమ పరిధిలో లేని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే శాఖ ఏడి భరత్ కుమార్, హౌసింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో ప్రతి కూలీకి పని కల్పించాలి

- మండల అభివృద్ధి అధికారి సి.రామకృష్ణయ్య





దువ్వూరు,ఏప్రిల్ 02.అక్షర టైమ్స్:-

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకము నకు వెళుతున్న కూలీలకు ప్రతి ఒక్కరికి పని కల్పిం చాలని మండల అభివృద్ధి అధికారి సి. రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారము స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో ఏపీఓ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మండలం లోని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ తో సమావేశం నిర్వహిం చారు .ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో పనికి వెళ్తున్న ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలన్నారు. ప్రతి ఒక్క కూలీకి 307 రూపాయలు పడేటట్లు పని కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి కూలీలకు ఏడు రూపాయలు అదనంగా పెంచినట్లు ఎంపీడీవో సూచించారు. ప్రతి ఒక్కరూ మంచినీళ్లు తీసుకెళ్లాలని, ఉదయమే పనికి వెళ్లి, సిబ్బంది సూచించిన మేరకు పని చేయాలని తెలిపారు. గ్రామంలో ఇప్పటికీ ఉపాధి హామీ కార్డు లేని వారు ఉంటే గుర్తించి వారికి కార్డులు మంజూరు చేయించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మీనారాయణ, ఈసీ ఇందిరా ప్రియాంక,టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# సంపదను సృష్టించడం నాయకుడి లక్షణం..!!

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్..
- కానపల్లె గ్రామ సచివాలయ నూతన భవన సముదాయాన్ని ప్రారంభించిన మంత్రి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు...



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 2:-అక్షర టైమ్స్ (బ్యూరో)


సంపదను సృష్టించడం నాయకుడి ప్రధాన లక్ష్యం అని, ఉన్నవూరు, సొంత ప్రాంతాన్ని చక్కబెడితే.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినట్లే అని.. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ అభివర్ణించారు.

ప్రొద్దుటూరు మండలం కానపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవన సముదాయ ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా గ్రామ సచివాలయ భవనానికి జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ప్రారంభోత్సవం చేయగా, భారత్ నిర్మాణ్ సేవా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డితో కలిసి మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం రైతు సేవాకేంద్రాన్ని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు.

ఈ సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. పల్లెసీమల ప్రగతికి గ్రామ సచివాలయాలే ఆయువు పట్టు అని తెలుపుతూ..సంపదను సృష్టించడం నాయకుడి ప్రధాన లక్ష్యం అన్నారు. అదే నిజాన్ని నమ్మిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ.. ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక స్థితిని ప్రస్తుతం 4వ స్థానంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. అదే బాటలో నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 విధానం ద్వారా.. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పారిశ్రామికవేత్తల సమన్వయ సహకారంతో ముందుకు సాగుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో.. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజల ఇంటి ముంగిటే గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా అన్ని రకాల విస్తృతమైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. కేంద్ర ఆర్థిక సంఘం సహకారంతో వైద్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం వినూత్నమైన మార్పులను తీసుకొచ్చిందన్నారు. సేవలను మరింత విస్తృతం చేస్తూ.. ప్రజలకు ఆరోగ్య భద్రతను కల్పిస్తోందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరంగా తన వంతు సహకారాన్ని అందించడంలో ఎప్పుడూ ముందుంటామన్నారు.చడంలోరాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన, సంపన్నమైన పట్టణంగా ప్రొద్దుటూరు అభివృద్ధి చెందుతోందన్నారు. అలాంటి ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలను సంతృప్తికరంగా అందిస్తోందన్నారు. పేదరిక నిర్మూలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి4 విధానం ద్వారా.. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇంకనూ పేదలుగా మిగిలి ఉన్న కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి, అధికారి, ఆర్థిక సంపన్నులు తమవంతు బాధ్యతను తీసుకోవాలన్నారు. సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులు ఎంతో కొంత శక్తి సామర్థ్యాలను అవసరమున్న మేరకు ఇతరులకు అనుసంధానం చేసి పీ 4 విధానాన్ని సఫలీకృతం చేయాలన్నారు. విద్య ఆరోగ్య ఆర్థిక జీవనోపాధిలో వృద్ధి సాధించి పేదరికం నిర్మూలించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రొద్దుటూరు నియోజకవర్గం ముందంజలో నడుస్తోందని చెప్పడానికి గర్విస్తున్నామన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా గ్రామ సచివాలయ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పని చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయాలు రాష్ట్రాభివృద్ధికి ప్రమాణికాలుగా నిలిచాయన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా ఒకే ప్రాంగణంలో గ్రామీణ ప్రజలకు అన్ని రకాల సేవలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోనే అత్యంత అధునాతన వసతులతో.. ఒకే ప్రాంగణంలో గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల భవనాలను ప్రభుత్వ నిధులతో నిర్మించి, ప్రస్తుతం ప్రారంభానికి నోచుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రజల వద్దకే పాలనను తీసుకువచ్చే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న గ్రామ సచివాలయ భవనాలు ప్రభుత్వ ప్రజా సేవలకు ప్రమాణికాలుగా సచివాలయ భవనాలు నిలిచాయని చెప్పుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. స్వర్ణాంధ్ర ఏ2047 లో భాగంగా పబ్లిక్, ప్రజలు, దాతలు పార్టనర్షిప్ తో అట్టడుగునున్న 20 శాతం పేదలను, అత్యున్నతంగా వున్న 10 శాతం సంపన్నుల ద్వారా అభివృద్ధి చేయడం పి4 కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం "జీరో పావర్టీ పి4 పాలసీ" అమలుకు కృషి చేస్తోందన్నారు. వెనుకబడిన కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు ఈ పి4 పాలసీ ఎంతో ఉపయుక్తం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సమాజానికి ఎంతో కొంత మేలు చేయాలనే భావనతో, ఏదో విధంగా సహాయ సహకారాలు అందించి పేద కుటుంబాలను అభివృద్ధి వైపు నడిపించాలని కోరారు. అలాగే ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో ఎప్పటినుండో పరిష్కారానికి నోచుకోలేని మడూరు కాలువ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేయపడతామని, కానపల్లె గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సమస్యను కూడా శాస్వితంగా పరిష్కరిస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా.. ఉన్న ఊర్లలోనే అన్ని రకాల ప్రభుత్వ సేవలు పొందే అవకాశం కలుగుతోందన్నారు. విద్యాభివృద్ధికోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు అభినందనీయం అన్నారు. ఎమ్మెల్యేలు ఆదినారాయణ రెడ్డి, వరదరాజుల రెడ్డిలు మాట్లాడుతూ... సమాజంలోని వివిధ వర్గాలు, మేధావులు, నిపుణులు, ప్రజలు తమ సహకారాలు అందించి ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని పేదరహితం చేయాలని కోరారు. పేదరిక స్థాయిని తగ్గిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి మన పరిధిలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ సమాజ శ్రేయస్సుకు దోహదపదాలన్నారు. గ్రామాల్లో అసమానతలు తగ్గించి వనరులను సద్వినియోగం చేసుకొని పేదరికాన్నినిర్మూలించాలన్నారు. సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులు ఎంతో కొంత శక్తి సామర్థ్యాలను అవసరమున్న మేరకు ఇతరులకు అనుసంధానం చేసి.. వారి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో వృద్ధిలోకి తీసుకురావాలన్నారు. పేద కుటుంబాల ఆర్థిక స్వావలంబన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాల సంక్షేమ పథకాలను అందించి, వారి ఆర్థిక జీవన పరిస్థితిని మెరుగుపరుస్తున్నాయన్నారు. అన్ని రకాల ప్రభుత్వ సేవలను ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందజేయాలని, అర్హతవున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా విధులు నిర్వహించే బాధ్యత.. సచివాలయ సిబ్బందికి, ఆరోగ్య కేంద్రం, రైతు సేవా కేంద్ర సిబ్బందిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచులు సంఘం అధ్యక్షులు, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొండ్రెడ్డి శివచంద్రారెడ్డి, తెదేపా నాయకులు ముక్తియార్, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, ప్రొద్దుటూరు డిఎస్పీ భావన, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, స్థానిక తహసీల్దార్ గంగయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ డ్రైవింగ్ చేయొద్దని మందలించాడని కారణంతో కత్తితో దాడి చేసిన ఇద్దరినీ అరెస్టు చేసిన పోలీసులు..!!





కమలాపురం, ఏప్రిల్. 2:-అక్షర టైమ్స్ (బ్యూరో)

వైయస్సార్ కడప జిల్లా ఎస్పీ.. ఈజీ.. అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కడప ఎస్ డి పి ఓ. వెంకటేశ్వర్లు మరియు కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె . రోషన్ పర్యవేక్షణ లో కమలాపురం ఎస్సై. యు. ప్రతాప్ రెడ్డి. వారి సిబ్బంది. రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు ఈ దినం అనగా 02.04.2025 వ తేది ఉదయం 09.30 %గూవీ% గంటలకు కమలాపురం టౌన్, పుట్లంపల్లెకు వెళ్ళు రోడ్డు లో కంచి వరదరాజుల స్వామి గుడి దగ్గర రాష్ డ్రైవింగ్ చెయ్యవద్దనిమందలించినాదని కక్ష కట్టి కత్తితో దాడి చేసి గాయపరచిన వ్యక్తులను అరెస్ట్ చేసి వారు నేరానికి ఉపయోగించిన కత్తి మరియు. హీరో స్పెండర్ ప్లస్ టూవీలర్. ను. స్వాదీనం చేసుకోవడం అయినది.

నేర నేపథ్యము:

కమలాపురం టౌన్, ఇందిరమ్మ కాలనీ కి చెందిన షేక్ సల్మాన్ అను వ్యక్తి తన బైక్ పై కమలాపురం టౌన్, ఆక్సా నగర్ వీదులల్లో చాలా వేగంగా తిరుగుతూ ఉంటుండగా, అదే ఏరియా కు చెందిన షేక్ సోహైల్ అనే వ్యక్తి పై షేక్ సల్మాన్ ను అలా వీధుల్లో బైక్ ను నడపవద్దని ఆక్సిడెంట్ లు జరిగే అవకాశం ఉందని మందలించినాదని సదరు విషయం ను మనస్సులో పెట్టుకుని షేక్. సల్మాన్ తన తండ్రి అయిన మహబూబ్ షరీఫ్ తో కలిసి 31.03.2025 వ తేది బాదితుడు అయిన సోహైల్ తన ఇంటి ముందు ఉన్న సిమెంట్ రోడ్డు పై నిలబడి ఉండగా కావాలనే బైక్ ను తగిలించి అతను కిందపడిన తరువాత కత్తితో మెడపై పొడిచి బలమైన రక్తగాయం కలుగచెయ్యడం అయినది. అదే సమయం లో విడిపించడానికి వచ్చిన షబాజ్, రియాజ్ అను వారిని కూడా షేక్ సల్మాన్ తన తండ్రి సహాయంతో పొడిచి గాయపరచడం అయినది.

పోలీస్ శాఖ తరుపున ప్రజలకు విన్నపము:

అల్లరి, చిల్లర గా అర్ధ రాత్రులు పిల్లలను బయట తిరగకుండా తల్లిదండ్రులు తమ పిల్లల్లపై శ్రద్ధ చూపాలి. మైనర్ పిల్లలకు బైక్ లను ఇవ్వవద్దు అదే సమయములో మేజర్ పిల్లలు ఏ విధంగా వాహనాలను నడుపుతున్నారు, సమాజం పట్ల ఏ విధమైన గౌరవం తో ఉన్నారని గమనించి తమ పిల్లలను క్రమశిక్షణ తో పెంచాలి. మైనర్ పిల్లలకు బైక్ లు లేదా ఇతర వాహనాలను నడుపుతాను అనుమతి ఇస్తే అట్టి తల్లిదండ్రులు కూడా పోలీసు వారు తీసుకునే చట్టపరమైన చర్యలకు భాధ్యులు అవుతారు. రాత్రి 11 గంటలు దాటిన తరువాత కారణం లేకుండా ఎవరు బయట తిరిగినా మరియు గంజా త్రాగడం లేదా, అమ్మకం కు పాల్పడినా, లేదా అనుమనితంగా ప్రవర్తించినా వారిపై కేసులు నమోదుపరచి రిమాండ్ కు పంపబడును. అట్లు ప్రవర్తించిన వారు తిరిగి అదే నేరంలో పాల్గొంటే వారిపై సస్పెక్ట్ లేదా రౌడీ షీట్ లను ఓపెన్ చేయబడుతుందని కావున ప్రతి ఒక్కరు భాధ్యతగా ఉండాలని తెలియచేయ్యడం అయినది.కమలాపురం సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు అనగా గంజా, గ్యాంబ్లింగ్, మట్కా, క్రికెట్ బెట్టింగ్, ఇసుక అక్రమ రవాణా, మధ్యము అక్రమ రవాణాకు సంబందించిన సమాచారాన్ని ప్రజలు డయల్ 112 కు గాని, %ఎఱ% కమలాపురం సర్కిల్ 9121100529, %ంఱ% కమలాపురం 9121100532 ఫోన్ నంబర్లు కు తెలిపి వాటిని అరికట్టుటకు సహకరించవలసినదిగా మనవి. పై విధముగా సమాచారము ఇచ్చిన వారి వివరాలు గోప్యముగా ఉంచబడుతాయి. పోలీస్ శాఖ తరుపున తగిన పారితోశకము ఇవ్వబడును.

అరెస్ట్ కాబడిన ముద్దాయి పూర్తి వివరములు :

1. షేక్ .సల్మాన్ వయస్సు : 19 సంవత్సరాలు, %ం/శీ%. మాబు షరీఫ్. ఏమహబూబ్ షరీఫ్. కులం ముస్లిం. ఓ సి సి. కూల్ డ్రింక్స్ వర్క్. %తీ/శీ% ఇందిరమ్మ కాలనీ కమలాపురం టౌన్.
2. షేక్ మహబూబ్ షరీఫ్ ఏ షరీఫ్ వయసు 45 సంవత్సరాలు, %ం/శీ% మావల్లి. కులం, ముస్లిం, ఓ సి సి. లారీ డ్రైవర్. . %తీ/శీ% . ఇందిరమ్మ కాలనీ కమలాపురం టౌన్

సీజ్ చేయబడిన ఆర్టికల్స్ వివరాలు.

1. ముద్దాయిలు నేరానికి ఉపయోగించిన ఒక కత్తి.
2. ముద్దాయిలు నేరం చెయ్యడానికి మరియు నేరం చేసిన తరువాత పారిపోవడానికి ఉపయోగించిన హీరో హొండా స్పెండర్ ప్లస్ టూ వీలర్..ను ఉపయోగించినట్లు తెలిపారు..

PRINTED,PUBLISHED AND OWNED BY B.JAVEED BASHA printed at M/s Aliya Publcation, #7-235-A Maniyar Street, Near Main bazar, Tadipairi - 515411, Anantapuram District , Andhra pradesh Published at M/S Aliya Publications.# 7-235-A. Maniyar Sreet.Near Main bazar. Tadpatri - 515411. Anantapuram District. Andhra pradesh 515411
Editior B.JAVEED BASHA RNI.NO : APTEL/2022/90211 Cell: 8330922220 Email: akshratimes@gmal.com